**పత్రికా ప్రకటన** తేది.28-04-2017.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 10 సం॥ జైలు శిక్ష మరియు రూ. ఐదు వేల రూపాయల జరిమానా.

భవానిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మరిపాలెం సెంటర్‌కు చెందిన ఒక మైనర్ బాలికను బాలిక స్నేహితుడైన ముద్దాయి బిట్రా ఆనంద్ @ వీరాంజనేయులు @ వీరయ్య (25) 2014వ సంవత్సరంలో ఇంటికి దగ్గర్లో ఉన్న కిరాణా కొట్టుకు వెళ్ళిన సమయంలో బిట్రా ఆనంద్ బండిపై ఎక్కించుకుని తీసుకు వెళ్ళి బలవంతంగా అత్యాచారం చేసినట్లు భవానిపురం పోలీస్ స్టేషన్‌లో కేసుగా నమోదు చేయడం జరిగింది.

విచారణలో ముద్దాయి అయిన బిట్రా ఆనంద్ @ వీరాంజనేయులు @ వీరయ్య (25)కు 2014వ సంవత్సరంలో ఎలక్షన్ సందర్భంగా ఒక పార్టీకి కరపత్రములు పంచేసమయంలో కుమ్మరిపాలెం సెంటర్‌కు చెందిన మైనర్‌బాలికను పరిచయం చేసుకుని, నిన్ను ప్రేమిస్తున్నానని పెళ్ళిచేసుకుంటానని మాయమాటలు చెప్పినాడు. ఈ క్రమంలో ది.28.04.2014న రాత్రి సమయంలో సదరు బాలిక కిరాణాకొట్టుకు వెళ్ళు సమయంలో నిందితుడు మోటారువాహనంపై వచ్చి బలవంతంగా బండిఎక్కించుకుని, భవానిపురం లారీస్టాండ్ సమీపంలోని మూసివేయబడిన యమహా షోరూం వద్దకు తీసుకుని వెళ్ళి 10 రోజులలో పెళ్ళి చేసుకుంటానని నమ్మబలికి మైనర్‌బాలికను బలవంతంగా అనుభవించినట్లు, ఆరాత్రి అంతయూ అక్కడే ఇద్దరు ఉన్నట్లు, తరువాతిరోజు పనిఉందని ఇప్పుడే వస్తాను అని చెప్పి బయటకు వెళ్ళి సాయంత్రం వరకూ రాకపోయే సరికి అతని ఇంటికి వెళ్ళి విచారించగా అతనికి వివాహం అయ్యిందని, భార్యను తీసుకురావడానికి అత్తగారింటికి వెళ్ళినట్లు తెలుసుకుంది.వెంటనే తాను మోసపోయానని గ్రహించి ఇంటికి వెళ్ళి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలుపగా తరువాత తల్లిదండ్రులు సదరు మైనరుబాలికను తీసుకుని వెళ్ళి భవానిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా భవానిపురం పోలీస్‌వారు కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్టు కోర్టుకు హాజరుపరిచినారు.

ఈ నేపథ్యంలో మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదుపై ఎ.సి.బి కోర్టు వారు 14 మంది సాక్షులను విచారించి మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసినట్లు నేరం ఋజువైనందును ఈ రోజున ది.28.04.2017న నిందితుడు బిట్రా ఆనంద్ (25) 10 సం॥లు ఖఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు రూ.5 వేల రుపాయలు జరిమానా విధించడం జరిగింది.

-- xx --